క్లుప్తంగా

రిజర్వాయర్ కట్టపై మంత్రుల వాకింగ్!



ఆనకట్టపై వాకింగ్ చేస్తున్న మంత్రులు తుమ్మల, పొంగులేటి పక్కన కలెక్టర్

వైరా: వైరాలో లింక్ కెనాల్ శంకుస్థాపనకు హాజరైన మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు రిజర్వాయర్ కట్టపై కాసేపు సేదతీరారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మధిర నుంచి వైరాకు చేరుకోవడం ఆలస్యం కావడంతో కలెక్టర్ గౌతమ్‌తో కలిసి మంత్రులు రిజర్వాయర్‌ను పరిశీలించారు. అక్కడే సిమెంట్ బల్లపై కూర్చుని అల్పాహారం తీసుకోవడంతో పాటు కాసేపు ఆనకట్టపై వాకింగ్ చేశారు.

సమస్యాత్మక గ్రామాల్లో పోలీసుల కవాతు



కవాతు నిర్వహిస్తున్న పోలీసులు, కేంద్ర బలగాలు

పెనుబల్లి: మండలంలోని రామచందర్‌రావు బంజర్‌లో బుధవారం పోలీసు కవాతు నిర్వహించారు. లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా సమస్యాత్మక గ్రామాల్లో కవాతు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రామచందర్‌రావు బంజర్‌లో పోలీసు ఉన్నతాధికారులు, కేంద్ర సాయుధ బలగాలు, పారా మిలటరీ బలగాలతో కవాతు నిర్వహించినట్లు వియంబంజర్ ఎస్సై కె.వెంకటేష్ తెలిపారు.

'ఉపాధి' కూలీల సంఖ్య పెంచండి

వేంసూరు: ఉపాధిహామీ పనుల్లో కూలీల సంఖ్య పెంచాలని ఏపీడీ వెంకటరాజు సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్‌లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలో ప్రతి రోజు 3వేల మంది కూలీలు హాజరుకావాలని, ప్రతి గ్రామంలో 150 మంది కూలీలు పనులకు ఉపాధిహామీ పనులకు వచ్చే విధంగా ఫీల్డ్ అసిస్టెంట్లు చొరవ చూపాలన్నారు. అదే విధంగా నర్సరీల్లో ఇళ్లకు పంపిణీ చేసే మొక్కల్లో పూలు పండ్ల మొక్కలు పెంచాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ నాగేశ్వరరావు, ఏపీఓ బి.కోటేశ్వరరావు, ఉపాధిహామీ ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

అన్నం పరబ్రహ్మ స్వరూపం



అన్నదానం చేస్తున్న దృశ్యం

మధిర: అన్నం పరబ్రహ్మ స్వరూపం అని, అన్ని దానాల కంటే అన్నదానం మిన్న అని వినాయకుడి గుడి మాజీ చైర్మన్ కోనా జగదీష్ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని మెయిన్ రోడ్డులో వేంచేసి ఉన్న వినాయకుడి గుడి వద్ద దాతల ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదానాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదల ఆకలి తీర్చేందుకు దాతల సహకారంతో అన్నదానాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అన్నదానాలకు ఆర్థిక సహాయం అందజేసిన దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పేదల కోసం ప్రతి బుధవారం వినాయకుడి గుడి వద్ద అన్నదానం ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

పరామర్శ

కొణిజర్ల: పదిహేను రోజుల క్రితం హత్యాయత్నానికి గురై హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కొణిజర్ల మాజీ సర్పంచ్ సూరంపల్లి రామారావును కేంద్ర మాజీ మంత్రి, రాజ్యసభ సభ్యురాలు గారపాటి రేణుకా చౌదరి, ఆమె భర్త శ్రీధర్ చౌదరిలు బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయనపై హత్యాయత్నానికి పాల్పడిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకునే వరకు విశ్రమించేది లేదన్నారు. సూరంపల్లిని ధైర్యంగా ఉండమని హితవు పలికారు

టీజీపీఏ బలోపేతం దిశగా చర్యలు

ఎర్రుపాలెం: తెలంగాణా గురుకులాల పేరంట్స్ కమిటీల బలోపేతం దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు టీజీపీఏ కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి పొట్టపింజర చిట్టిబాబు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు గురుకులాల భద్రతే లక్ష్యంగా టీజీపీఏ సంఘం ముదుంకు వెళ్తుందన్నారు. ఈ సంఘం మండల స్థాయి కమిటీలు పూర్తిచేసే ప్రక్రియలో భాగంగా తల్లిదండ్రులు భాగస్వాములు కావాలన్నారు. ఈ నెల 14న గురుకులంలో తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి పేరంట్స్ హాజరుకావాలని కోరారు.



సత్తుపల్లి రింగ్‌సెంటర్‌లో అడ్డదిడ్డంగా వెళ్తున్న వాహనదారులు

దూసుకొస్తున్నాయ్

- నిర్లక్ష్యంతో పెనుప్రమాదం
- సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ డ్రైవింగ్
- కొంపముంచుతున్న రాంగ్‌రూట్
- హెల్మెట్ ధరించడాన్ని మరిచిన పలువురు..

అతివేగం.. అజాగ్రత్త.. నిర్లక్ష్యం.. మద్యం మత్తు.. కారణమేదైనా రహదారులు రక్తమోడుతున్నాయి. నిబంధనలు లెక్కచేయక ప్రమాదాల అంచున నడిపే వాహనదారులు చివరికి.. కష్టాన్ని మిగుచ్చుతున్నారు. నియోజకవర్గ కేంద్రమైన సత్తుపల్లి పట్టణంలో రోడ్డు ప్రమాదాలు నిత్యకృత్యంగా మారటం ప్రజలకు కలవరానికి గురి చేస్తుంది. దీనికి తోడు ఎవరో చేసిన తప్పు ఫలితంగా కొన్ని కుటుంబాలు రోడ్డున పడుతుండగా.. మరికొంత మంది క్షతగాత్రులౌతున్నారు.



పాత సెంటర్‌లో మరమ్మతులకు నోచుకోని సిగ్నల్ లైట్లు

సత్తుపల్లిటౌన్: వేగం కన్నా.. ప్రాణం మిన్న.. అతివేగం ప్రాణానికే ప్రమాదకరం.. ఇలాంటి సూచనలు ఎన్ని పెట్టినా, పోలీసులు, రవాణాశాఖ ఎన్ని తనిఖీలు చేపట్టినా వాహనదారుల నిర్లక్ష్యంతో ప్రమాదాలు ముంచుకొస్తున్నాయి.

వాహనాలు పెరగటంతో..

పట్టణంలో అంతకంతకు వాహనాల సంఖ్య పెరుగుతుంటే నిర్లక్ష్యంతో చేస్తున్న తప్పులు ప్రాణాల మీదకు తెస్తున్నాయి. ఇరుకుగా ఉన్న రోడ్లు, పార్కింగ్ వసతి లేని దుకాణాలు పుర ప్రజలకు ట్రాఫిక్‌తో ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. రయ్.. రయ్‌మంటూ.. ద్విచక్ర వాహనాలు నడుపుతూ యువత బెంబేలెత్తిస్తుంది. వాహన దారులు రహదారిపై వెళ్లే ప్రజలను హడలెత్తిస్తున్నారు.

నియంత్రణ లేక..

ద్విచక్రవాహనాల వేగానికి అడ్డూ అదుపూ లేకుండా పోతుంది. పట్టణంలో నిత్యం రద్దీగా ఉండే జాతీయ రహదారిపై పోలీస్ అధికారుల పర్యవేక్షణ కొరవడింది. సెల్‌ఫోన్ మాట్లాడుతూ నడపటం.. మద్యంతాగి డ్రైవింగ్ చేయటం, నింధనలు పట్టించుకోక పోవటం, రాంగ్‌రూట్ డ్రైవింగ్ వంటి కారణాలతో రోడ్డు ప్రమాదాలకు ఆస్కారం ఏర్పడుతుంది. పట్టణంలోని జాతీయ రహదారిపై ప్రమాద హెచ్చరికలు ఏర్పాటు చేసి ద్విచక్రవాహనదారుల దూకుడుకు కళ్లెం వేయాలని ప్రజలు కోరుతున్నారు.

ఇక్కడ జాగ్రత్త సుమా..

రింగ్‌సెంటర్: పట్టణంలోని రింగ్‌సెంటర్‌లో సిగ్నల్స్ పాటించకుండా వాహనాలు నడపటం, ట్రాఫిక్ పోలీసులు లేకపోవటం వల్ల నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి.

వేంసూరురోడ్: ఎంపీఐ కార్యాలయం ఎదుట, షాదీఖానా ముందు, ఎన్టీఆర్‌నగర్ మూలమలుపు వద్ద స్పీడ్ బ్రేకర్లు లేకపోవటంతో తరచూ అనేక మంది ప్రమాదాల బారినపడుతున్నారు.

వెంగళరావునగర్ మదర్సా, బస్టాండ్ ఇన్‌గేట్ సెంటర్, బాలాజీ థియేటర్ సెంటర్, కల్పతరురోడ్ సెంటర్, పాతసెంటర్, హనుమాన్‌నగర్ ప్రాంతాలు రోడ్డు ప్రమాలకు నిలయాలుగా మారాయి. ఈ ప్రమాదాలు ద్విచక్రవాహనాల వల్లే అధికంగా ఉన్నాయి.

"స్పీడ్‌గన్ ఏర్పాటు చేస్తాం..



సత్తుపల్లి పట్టణంలో వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు లేజర్ స్పీడ్‌గన్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నాం. పాతసెంటర్‌లోని సిగ్నల్ లైట్ల మరమ్మతులను చేపట్టేందుకు మున్సిపాలిటీకి ప్రతిపాదనలు పంపించాం. ప్రమాదాల నివారణకు అన్ని చర్యలు తీసుకుంటున్నాం.

– ఎ.రఘు, ఏసీపీ, సత్తుపల్లి

విద్యార్థులు ఇష్టపడి చదవాలి

ప్రభుత్వ పాఠశాలల వార్షికోత్సవ వేడుకలు



మధిరరూరల్: మాట్లాడుతున్న కాంప్లెక్స్ హెచ్‌ఎం పద్మ



బోనకల్: సీఎంఓ రాజశేఖర్‌కు జ్ఞాపిక అందజేస్తున్న పాఠశాల యాజమాన్యం

కల్లూరు/ బోనకల్/ మధిరరూరల్/ ఏన్కూరు: విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని ఎంఈఓలు వై.ప్రభాకర్, దుగ్గిరాల జయరాజు, కాంప్లెక్స్ హెచ్‌ఎం పి.పద్మ, సీఎంఓ యనగందుల రాజశేఖర్, నోడల్ ఆఫీసర్ దామాల పుల్లయ్య తెలిపారు. బుధవారం కల్లూరు ప్రాథమిక, బోనకల్ ఉన్నత పాఠశాలల్లో వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. అదే విధంగా మధిరరూరల్ మండలంలోని మాటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పది చదువుతున్న విద్యార్థులకు బుధవారం వీడ్కోలు సమావేశంతో పాటు పాఠశాల వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఏన్కూరు మండలంలోని బురధరాఘవాపురం జెడ్పీ ఉన్నతపాఠశాలలో పది విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. అనంతరం బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ వార్షికోత్సవ వేడుకలకు వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ప్రతి ఏడాది పాఠశాలల్లో నిర్వహించిన వార్షికోత్సవాలు బడిపట్ల విద్యార్థుల్లో నమ్మకం, విశ్వాసాన్ని నింపుతాయన్నారు. విద్యార్థుల పట్ల ఉపాధ్యాయుల కృషి, తల్లిదండ్రుల తోడ్పాటు ఉంటే అద్భుతాలు సృష్టిస్తారన్నారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించారు. కల్లూరులోని పాఠశాల అభివృద్ధికి హెచ్‌ఎం నున్నా కృష్ణయ్య విశేష కృషి చేశారని పేర్కొన్నారు. బోనకల్‌లో విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందించారు. ఈ కార్యక్రమాలల్లో హెచ్‌ఎం నున్నా కృష్ణయ్య, ఉపాధ్యాయులు గోపిచంద్, జాన్సీ, కార్యక్రమంలో ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు చెరుపల్లి శ్రీహరి, శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు దీవి సాయి కృష్ణమాచార్యులు, సంక్రాంతి శ్రీనివాసరావు, కొలగాని ప్రసాదరావు, మేడేపల్లి శ్రీనివాసరావు, చౌడవరపు సునీత, రెంటపల్లి భాగ్య శ్రీనివాసరావు, బానోత్ బావ్ సింగ్, వేము రాములు, గుంటుపల్లి రమాదేవి, లక్ష్మి, సత్యనారాయణ, టి.కైలాసరావు, పి.రామారావు, కె.భారతి, సుమలత, డి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మానవతా విలువలను పెంపొందించుకోవాలి

మధిర: విద్యార్థులు విద్యతోపాటు మానవతా విలువలను పెంపొందించుకోవాలని శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్ అధినేత బి.అంజన్ బాబు సూచించారు. మండలంలోని ఆత్కూరు గ్రామంలోని శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్లో బుధవారం తల్లికి వందనం అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొని వారి పిల్లలకు ఆశీస్సులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేటి సమాజంలో మానవతా విలువలు కనుమరుగవుతున్న తరుణంలో స్కూల్ దశ నుంచే విద్యార్థులకు ఆప్యాయత, అనురాగం, విలువలపై అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ చందు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రూ. 1.50 కోట్లతో రామాలయం నిర్మాణం

సత్తుపల్లి: పట్టణంలోని అయ్యగారిపేట శ్రీసీతారామాలయం పునఃనిర్మాణాన్ని రూ.1.50 కోట్లతో చేపట్టినట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు, డీసీసీబీ డైరెక్టర్ చల్లగుండ్ల కృష్ణయ్య తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పూర్వకాలం నుంచి చిన్న మండపంలో ఉన్న ఈ ఆలయాన్ని పునఃనిర్మిస్తున్నట్లు తెలిపారు. పూర్తిస్థాయిలో రాతికట్టడం తరహాలో చేపట్టడం జరుగుతుందన్నారు. ఆలయ నిర్మాణానికి భక్తులు సహకరించాలని కోరారు.

కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ


చింతకాని: మండల కేంద్రంలోని రైతువేదికలో 47 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఎంపీపీ కోపూరి పూర్ణయ్య బుధవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ తిరుపతి కిషోర్, వైస్ ఎంపీపీ హనుమంతురావు, తహసీల్దార్ రమేష్, ఎంపీడీఓ రామయ్య, ఎంపీటీసీ సభ్యులు ప్రసాద్‌రావు, వీరభద్రం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, నాయకులు కిషోర్, నాగార్జున్, గోవిందరావు పాల్గొన్నారు.

అనారోగ్యంతో ఫొటోగ్రాఫర్ మృతి

తల్లాడ: తల్లాడకు చెందిన ఫొటోగ్రాఫర్ దగ్గుల జితేందర్ రెడ్డి(48) బుధవారం అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. జితేందర్‌రెడ్డికి 1989 టెన్త్ బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఘనంగా నివాళులర్పించారు. గతేడాది మార్చి 26న జరిగిన టెన్త్ బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో ఉత్సాహంగా పాల్గొన్న జితేందర్‌రెడ్డి సమ్మేళనం జరిగి ఏడాది నిండక ముందే మృతి చెందటం బాధాకరమణి స్నేహితులు పేర్కొన్నారు. ఫొటోగ్రాఫర్లు, పలువురు నాయుకులు జితేందర్ రెడ్డి భౌతిక కాయంపై పూల మాలలు వేసి నివాళులర్పించారు.

హుండీ ఆదాయం లెక్కింపు

కల్లూరు: కల్లూరులోని శ్రీ కాశ్మీర మహాదేవ క్షేత్రం (కల్లూరు అప్పయ్యస్వామి) శివాలయం హుండీ లెక్కింపు జరిగింది. ఈ ఏడాది శివరాత్రి సందర్భంగా మూడు రోజుల పాటు నిర్వహించిన జాతరలో ఆదాయం రూ.5,74,628 వచ్చింది. ఇందులో వేలం పాటల ద్వారా రూ. 1.81 లక్షలు, అభిషేకాల ద్వారా రూ. 1.13 లక్షలు, విరాళాల ద్వారా రూ. 8వేలు, కల్యాన కట్నాల ద్వారా రూ.3 వేలు, హుండీ ఆదాయం రూ. 2.08 లక్షలు, షాపుల ద్వారా 30 వేలు, ఇతర ఆదాయం రూ.31 వేలు వచ్చాయి. గత ఏడాది హుండీ ఆదాయం కంటే ఈ ఏడాది రూ. 1.08 లక్షల ఆదాయం పెరిగినట్లు ఆలయ మేనేజర్ ఎస్‌వీడ ప్రసాద్ పేర్కొన్నారు. ఆలయ కమిటీ చైర్మన్ మాడిశెట్టి వెంకటేష్, సభ్యులు పాల్గొన్నారు.



శివాలయంలో హుండీ ఆదాయాన్ని లెక్కిస్తున్న దృశ్యం

పోస్టర్లు ఆవిష్కరణ



సభ పోస్టర్లు ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్, నాయకులు

వైరా: మార్చి 20న హైదరాబాద్‌లో జరగనున్న గిరిజన హక్కుల గర్జన సభ పోస్టర్లను వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీజేపీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాడిన తెలంగాణ సాయుధ పోరాట యోధుడు గిరిజన ముద్దుబిడ్డ రామ్‌నాయక్ 74వ వర్ధంతిని పురస్కరించుకుని హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన మందిరంలో గిరిజన హక్కుల పోరాల సభ నిర్వహిస్తున్నారని ఆ సభకు గిరిజనులు అత్యధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు తేజావత్ కృష్ణకాంత్, రాములు, నాగేశ్వరరావు, రాంబాబు, రమేష్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే రాష్ట్ర అభివృద్ధి

కారేపల్లి: కాంగ్రెస్ పార్టీతోనే తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తలారి చంద్రప్రకాశ్ అన్నారు. బుధవారం కారేపల్లిలో ఏర్పాటు చేసిన పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీతారామ ప్రాజెక్టు నీళ్లను వైరా రిజర్వాయర్‌లోకి మళ్లించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం శంకుస్థాపన చేయటం గర్వనీయమని, సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం సస్యశ్యామలం కావాలన్నా, ఇందిరమ్మ రాజ్యం రావాలన్నా కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసి ప్రజలు అండగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు సురేందర్ మనియార్, హీరాలాల్, గోపాల్ నాయక్, మేదరి టోనీవీరప్రతాప్, భీముడు, వినోద్, బోడా సేట్‌రాం, కిలారి అప్పారావు, జాని, బాబు, నవీన్, రవీందర్, భగవాన్‌దాస్, నాగవేణి, శోభారాణి, పద్మ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

మధిర: మధిరలో పలు అభివృద్ధి పనులకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి బుధవారం శంకుస్థాపన చేశారు. మంత్రులు హెలీకాప్టర్‌లో మధిరకు సాయంత్రం 5 గంటలకు చేరుకున్నారు. అక్కడ ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు స్వాగతం పలికారు. అనంతరం మధిర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రహరీ నిర్మాణం, ట్యాంక్‌బండ్ వద్ద రూ.10 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులు, మధిర నుంచి నిధానపురం వరకు డబుల్ లైన్ బీటీ రోడ్డు, మధిర నుంచి ఆత్కూరుకు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు, మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్లు మొండితోక లత, శీలం విద్యాలత, కౌన్సిలర్లు మల్లాది సవిత, కోనా ధనికుమార్, మునుగోటి వెంకటేశ్వరరావు, ఎర్రగుంట లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కమ్మ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని వినతి..

రాష్ట్ర ప్రభుత్వం కమ్మ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ రామనాథం డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డిలను కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం 16 కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేసిందని.. కమ్మవారిలో కూడా పేదవారు ఉన్నారని వారి పిల్లల విద్య, వ్యాపార పరంగా అభివృద్ధిలోకి వచ్చేందుకు ఉపయోగపడతాయన్నారు.



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి ఉత్తమ్

అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం



సీసీరోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాగమయి

కల్లూరురూరల్: అభివృద్ధి.. సంక్షేమం.. కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి అన్నారు. మండలంలో బుధవారం వివిధ గ్రామ పంచాయతీలలో రూ.1.18 కోట్లతో వ్యయంతో నిర్మించిన సీసీరోడ్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మట్టా రాగమయి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడిన 90 రోజుల్లోనే ఐదు గ్యారెంటీలను అమలు చేశామన్నారు. వేసవిలో నీటి ఎద్దడి వారణ కోసం అవసరమైన చోట బోరు పంపులను మంజూరు చేస్తామన్నారు. ఈ సందర్భంగా కిష్టయ్య బంజరులో రూ.5 లక్షలు, లింగాలలో రూమ్ రూ.30 లక్షలు, ఎర్రబోయినపల్లిలో రూ.10 లక్షలు, తెలగవరంలో రూ.8 లక్షలు, చిన్నకోరుకొండిలో రూ.25 లక్షలు చొప్పున మొత్తం 1.18 కోట్ల వ్యయంతో నిర్మించిన సీసీరోడ్లను ఈ సందర్భంగా ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నున్నా రామకృష్ణ, పసుమర్తి చందర్‌రావు, ఎస్‌కె యాకూబ్‌అలి, ఏనుగు సత్యబాబు, తోటకూర శేషగిరిరావు, మచ్చ వెంకటేశ్వరరావుతో పాటు ఎంపీడీఓ చంద్రశేఖర్, ఏఈ వెంకటేశ్వరరావు, పంచాయతీ స్పెషలాఫీసర్లు బాబ్జీ ప్రసాద్, రత్నమ్మ, కార్యదర్శులు ఎండి ఆసిఫ్, రాంబాబు, నవీన్, లావణ్య, రామరాజు, రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

ఫిజియోథెరపీ సేవలను వినియోగించుకోవాలి

చింతకాని: దివ్యాంగ పిల్లల కోసం నిర్వహించే ఫిజియోథెరపీ సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని వైద్యురాలు వల్లూరి వసంత తెలిపారు. మండలంలోని లచ్చగూడెం ఉన్నత పాఠశాల ఆవరణలోని భవిత కేంద్రంలో దివ్యాంగ పిల్లలకు ఫిజియోథెరపీ అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఈ సేవలతో పిల్లల్లో శారీరక, మానసిక పరిపక్వత కనబడుతుందన్నారు. పాక్షిక అంగవైకల్యం కలిగిన పిల్లలకు అవసరమైన సహాయ పరికరాలను అందజేయటం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఐఈఆర్పీలు కేవీఎస్ కృష్ణారావు, భూక్యా దస్లీ, భవిత కేంద్రం సంరక్షురాలు అరికొట్ల లలితకుమారి, అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ

ముదిగొండ: ముదిగొండ జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు బుధవారం హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్ష సామగ్రి పంపిణీ చేశారు. పాఠశాలలో ఫేర్వెల్ పార్టీ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ కె.రాకేష్ 66 మంది విద్యార్థులకు తనసొంత కర్చులతో పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, ఇతరసామగ్రి అందించాడు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం కంభంపాటి శాంతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వేణుగోపాలస్వామి ఆలయానికి విరాళం

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి పట్టణంలోని శ్రీవేణుగోపాలస్వామి ఆలయ ప్రతిష్ఠ వేడుకలకు ఉప్పు హనుమంతురావు, నాగమణి దంపతులు రూ.75వేలు విరాళాన్ని బుధవారం ఆలయ కమిటీ నిర్వాహకులకు అందించారు. అదే విధంగా సుజాత, చంద్రకాంత్ దంపతులు రూ.25వేలు అందజేశారు. కార్యక్రమంలో గుంజా వెంకటేశ్వరరావు, మిద్దే రామకృష్ణ, వెంకటేశ్వరరావు, చెన్నారావు పాల్గొన్నారు.

బీటెక్ ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ

సత్తుపల్లిరూరల్: జేఎన్‌టీయూ విడుదల చేసిన బీటెక్ మొదటి సంవత్సరం ఫలితాల్లో మండలంలోని గంగారం సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. ఈ మేరకు ప్రిన్సిపాల్ వూటుకూరి శేషారత్నకుమారి వివరాలను వెల్లడించారు. వివిధ బ్రాంచ్‌ల్లో బానోత్ అక్షయ్‌కుమార్, కందుకూరి పద్మభూషణ్, ఎర్ర ధన్యశ్రీ, బాడిశ శ్రీనివాస్, రామడుగు జ్ఞానసమైక్య, పుచ్చకాయల జ్యోత్స్నారెడ్డి, అనుమోలు సంహిత, కందుకూరి ఉమేష్‌చంద్ర, లక్ష్మీప్రియ గువ్వల ఆమని, సత్య భాస్కరప్రియ, కనుమూర్తి ప్రణయ్ వెంకటసాయి అత్యధిక ఎస్‌జీఈపీఏ సాధించారని తెలిపారు. ఆయా విద్యార్థులను కళాశాల చైర్మన్, ఎంపీ బండి పార్థసారధిరెడ్డి, విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్టీ బండి అన్విద, సెక్రటరీ, కరస్పాండెంట్ దాసరి ప్రభాకర్ రెడ్డి, ప్రిన్సిపాల్ శేషారత్నకుమారి, చీఫ్ కౌన్సిలర్ కే.వీ.జవహర్, అధ్యాపకులు అభినందించారు.

ఘనంగా శ్రీవిజయసాయి ధ్యాన మందిర వార్షికోత్సవం

సత్తుపల్లిటౌన్: ఓం సాయి.. శ్రీసాయి.. జయజయ సాయి.. అంటూ భక్తుల సాయి నామస్మరణలతో సత్తుపల్లిలోని రాజీవ్‌నగర్ మార్మోగింది. కాలనీలోని శ్రీవిజయసాయి ధ్యానమందిరం 13వ వార్షికోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాయినాధునికి క్షీరాభిషేకం, పన్నీరాభిషేకం, విష్ణుసహస్రనామాలతో బాబాకి పూలాభిషేకం, విశేష పూజలు నిర్వహించారు. అదే విధంగా ఉత్సవ సాయికి అన్నాభిషేకం నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మందపాటి ముత్తారెడ్డి, చిలుకూరి దీప్తిరెడ్డి, శారద, సత్యనారాయణరెడ్డి, పాపారావు, ఉమామహేశ్వరరెడ్డి, నర్సింహారావు, హరికృష్ణారెడ్డి, సురేష్‌బాబు, కృష్ణారావు, కృష్ణ, మధు, లక్ష్మి పాల్గొన్నారు.



సాయినాధునికి పూజలు చేస్తున్న భక్తులు

సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



ముదిగొండ: సీఎం రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం చేస్తున్న కాపు సంఘం నాయకులు

ముదిగొండ/కారేపల్లి: మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆ సంఘం ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. క్యాబినెట్‌లో కాపు సంఘం గురించి చర్చించి నిర్ణయం తీసుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రమంత్రులు పొంగులేటి, తుమ్మలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు కనపర్తి శ్రీనివాసరావు, కాపు సంఘం సీనియర్ నాయకుడు మాజీ జెడ్పీటీసీ దేవేంద్రం, మాజీ ఎంపీపీ లక్ష్మి, కాశయ్య, వీరబాబు, వెంకటేష్, అన్వేష్, కాశయ్య, ఉపేందర్, మాధవరావు, పుల్లయ్య, మున్నూరు కాపు సంఘం నాయకులు గమిడి నరసింహారావు, ముత్యాల సురేష్, తేళ్ల శ్రీనివాసరావు, పగడాల నాగేశ్వరరావు, అడప పుల్లారావు, కంచి రమేష్, నూకల నగేష్, బండి శ్రీనివాసరావు, బండి వెంకన్న, వాకాటి సురేష్, నర్సింగ్ అశోక్, ఆది సతీష్, నూకల శ్రీధర్, కేతిమల్ల పృథ్విరాజ్, కందుల భద్రయ్య పాల్గొన్నారు.

ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటుపై..



సత్తుపల్లిటౌన్: సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న మట్టా దయానంద్

సత్తుపల్లిటౌన్/తల్లాడ: రాష్ట్ర ప్రభుత్వం ఆర్యవైశ్య సంఘం కార్పొరేషన్ ఏర్పాటు చేయడం పట్ల బుధవారం సత్తుపల్లి రింగ్‌సెంటర్‌లో బుధవారం పట్టణ, మండల ఆర్యవైశ్య సంఘం, వాసవీక్లబ్ ఆధ్వర్యాన సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్ కేక్‌కట్ చేసి ఆర్యవైశ్యులకు స్వీట్లు తినిపించి అభినందనలు తెలిపారు. అదే విధంగా తల్లాడలో ఆర్యవైశ్యులు ర్యాలీ నిర్వహించి స్థానిక వాసవీ కల్యాణ మండపం వద్ద సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో సోమిశెట్టి శ్రీధర్, వందనపు సత్యనారాయణ, గంగిశెట్టి జగదీష్‌కుమార్, పసుమర్తి గోపాలరావు, గుండు ఉమా, గుడిమెట్ల గాంధీ, మల్లూరు సూర్యనారాయణ, పోలిశెట్టి శివకుమార్, దోసపాటి ప్రసాద్, మొరిశెట్టి సాంబశివగుప్తా, గంగిశెట్టి ప్రసాద్, దిలీప్, వెంకటేశ్వరరావు, సన్ని, నరేష్, నంబూరి మోహన్‌రావు, జవ్వాజి నరసింహారావు, వేమిశెట్టి నాగన్న, కేతేపల్లి బాస్కర్‌రావు, చిత్తలూరి రమేష్, నేరెళ్ల చిన్న స్వామి, నగేష్, వెంకటేశ్వర్‌రావు, జగదీష్, పార్థసారధి, నరసింహారావు, కృష్ణ, బొగ్గారపు శ్రీరామ్మూర్తి పాల్గొన్నారు.

యాదవ కురుమ కార్పొరేషన్ ఏర్పాటుపై..

వేంసూరు: యాదవ కురుమలు ఏళ్ల తరబడి పోరాటాలు చేస్తూ నిరీక్షిస్తున్న యాదవ కురుమ కార్పొరేషన్ ప్రభుత్వం ఏర్పాటు చేయడం పట్ల యాదవ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నూనె హరిబాబు యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.